

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
మంగళవారం | 27 మే 2025
పేజీలు 8









బాధితుడి తండ్రి బిల్లుల కోసం ప్రభుత్వం ఇచ్చిన దబ్బులతో కట్టుకున్న ఇంటివద్ద తీసుకున్న ఫోటోలు

# కొడుకు ఇల్లు కబ్జాచేసిన చిన్నాన్న

* కంటికి కనిపించని తండ్రి * కళ్లు కనిపించని తల్లి

* దిక్కుతోచని స్థితిలో బాధితుడు * కోర్టుకు పొమ్మంటున్న అధికారులు

దయనీయ స్థితిలో ఉన్న యువకుడికి సొంత చిన్నాన్నే సినిమా చూపిస్తున్నాడు. కేవలం రెండు సెంట్లలో ఎప్పుడో అతని తండ్రి వేయించిన స్లాబుతో సహా కూలగొట్టేయించాడు. అధికారులు అతనికే సహకరించారు. అయితే బాధితుడికి అధికారపార్టీ బాధ్యులు సపోర్ట్ చేయడంతో పోలీసులు ఆ యువకుడిని, చిన్నాన్నను కూర్చోబెట్టి పంచాయతీ చేశారు. తప్పు ఒప్పుకున్న చిన్నాన్న తన అన్న మిగతా 2లో



ఇల్లు కొట్టేసి పిల్లర్లు వేసిన దృశ్యం

## పొలాల వద్దకు వెళ్లేందుకు
# దారి చూపండి మహాప్రభో

-పూర్వీకుల నుండి ఉన్న కాలిబాటను,బండ్ల బాటను మూసివేసి మాకు ఇబ్బంది పెడుతున్నారు

-ఐదు సంవత్సరాలుగా అధికారులు చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న ఫలితం లేదు.

-జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కుర్నూతల గ్రామం సోమబట్లవారిపల్లె, అగ్రహారం వాసులు

2లో



## ప్రజా సమస్యలను నిర్ణీత సమయంలోగా
# పరిష్కరించాలి

**-జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వెంకటాద్రి**


**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ.యం.వెంకటాద్రి పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (అడ్మిన్) గారి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి అదనపు ఎస్పీ (అడ్మిన్) నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని అదనపు ఎస్పీ (అడ్మిన్) తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.



సూర్య www.suryaa.com
మంగళవారం
27 మే 2025

## జగనన్న గోరుముద్దగానే పాఠశాల మెనూ

### -మాజీ ముఖ్యమంత్రి పై అంత ప్రేమ ఎందుకో





**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం విద్యాశాఖ అధికారులు పనితీరుపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి మండల విద్యాశాఖ అధికారులు సమస్య పైన తక్షణమే స్పందిస్తూ పరిష్కారం కొరకు ఆదేశాలు జారీ చేస్తూ ఉన్నప్పటికీ ఇంకా కొంతమంది అధికారుల నిర్లక్ష్యం చెడ్డ పేరు వచ్చేటి గా ఉంది పోలోపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు భోజనం మెనూ జగనన్న గోరుముద్దగానే ఉంచడంపై తీవ్ర విమర్శలకు తా విస్తున్నది రాష్ట్ర ప్రభుత్వం మహా సాధ్వి ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేసిన డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని మార్చినప్పటికీ అక్కడ ఉన్న ప్రధానోపాధ్యాయులకు ఆ విషయం తెలియకపోవడం తీవ్రంగా బాధిస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారు వారంలో ప్రతిరోజు ఎలాంటి భోజనం అందించాలనే విషయాన్ని విద్యార్థులకు క్లుప్తంగా తెలియజేయవలసిన బాధ్యత పాఠశాల యాజమాన్యం పైన ఉంది నిర్లక్ష్యానికి ప్రత్యేకగా ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది ఉన్నట్టు తెలుస్తున్నది ఏది ఏమైనాప్పటికీ మండల స్థాయి ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి పాఠశాల మెనూ మార్చి విద్యార్థులకు పూర్తి సమాచారాన్ని కనిపించే విధంగా చేస్తారని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## పొలాల వద్దకు వెళ్లేందుకు దారి చూపండి మహాప్రభో

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పూర్వీకుల నుండి మా పొలాల వద్దకు వెళ్లే కాలిబాట బండ్లబాటను మూసివేయడంతో పొలాలను సాగు చేసుకునేందుకు దారి లేక బీళ్ళుగా పెట్టి గత ఐదు సంవత్సరాలుగా కాళ్లు అరిగేలా అధికారులు చుట్టూ తిరగడమే కాకుండా 2020 సంవత్సరం 2022 సంవత్సరంలో రెండుసార్లు అప్పట్లో స్పందన కార్యక్రమంలో కూడా ఫిర్యాదు చేసిన మా సమస్య పరిష్కారం కాలేదంటూ అన్నమయ్య జిల్లా పరిధిలోని లక్కిరెడ్డిపల్లి మండలం కుర్నూతల గ్రామం సోమబట్లవారిపల్లి, అగ్రహారం కు చెందిన బండ్ల నాగేశ్వరి,కట్టెల గంగయ్య,కే.నాగిరెడ్డితో పాటు మరి కొంత మంది గ్రామస్తులు కలిసి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి మా పొలాల వద్దకు దారి చూపండి మహాప్రభో అంటూ వేడుకున్నారు. ఫిర్యాదు మేరకు వివరాల్లోకి వెళితే రాయచోటి నియోజకవర్గం పరిధిలోని లక్కిరెడ్డిపల్లి మండలం,కుర్నూతల గ్రామం సోమబట్లవారిపల్లె,అగ్రహారం లకు చెందిన రైతులకు కుర్నూతల గ్రామ పొలంలోని సర్వే నెంబర్ 4,5,6,13,7,6,8,9,10 సర్వే నెంబర్లలో సుమారు 50 ఎకరాలు పైగా భూములు ఉన్నాయి. గ్రామానికి అర్థ కిలో మీటర్ దూరంలో ఉన్న పొలాల వద్దకు రైతులు పూర్వకాలం నుండి కాలిబాటన, బండ్లబాటన వెళ్లి పంటలు సాగు చేసుకునే వారు. అయితే 5 సంవత్సరాల క్రితం ఆ రైతుల పొలాలకు సమీపంలోని వేరే రైతుల పొలాలను కుర్నూతల గ్రామం దెయ్యాల వాండ్లపల్లికి చెందిన బాబా ఫక్రుద్దీన్,మల్లి అనే ఇరువురు వ్యక్తులు కొనుగోలు చేశారు. వారు అంతటితో ఆగకుండా బండ్ల నాగేశ్వరి, కట్టెల గంగయ్య,నాగిరెడ్డి తదితర రైతుల పొలాలను కూడా తమకు విక్రయించాలని చెప్పడంతో అందుకు ఆ రైతులు నిరాకరించారు. దీంతో మనుసులో కక్ష పెట్టుకున్న బాబా ఫక్రుద్దీన్,మల్లి అనే ఇరువురు వ్యక్తులు పూర్వకాలము నుండి ఆ రైతుల పొలాల వద్దకు వెళ్లే కాలిబాటను,బండ్లబాటను మూసి వేయడంతో పొలాల వద్దకు వెళ్లేందుకు దారి లేక గత 5 సంవత్సరాలుగా పంటల సాగు లేక, పొలాలన్నీ బీళ్ళుగా మారాయని వారు ఫిర్యాదులో వివరించారు. ఈ విషయంపై పలు మార్లు స్థానిక రెవెన్యూ అధికారులతో పాటు 2020 సంవత్సరంలో,2022 సంవత్సరంలో రెండు దఫాలుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం లో కూడా ఫిర్యాదు చేయడం జరిగింద న్నారు. ఈ క్రమంలో 2020 సంవత్సరంలో అప్పటి లక్కిరెడ్డిపల్లి తహసిల్దార్ తో పాటు గ్రామ విఆర్ఓ గంగమ్మ గ్రామానికి వచ్చి దారి ఏర్పాటు చేస్తామని చెప్పిన అధికారులు మాకు దారి లేకుండా చేసిన బాబా ఫక్రుద్దీన్ తో మాట్లాడి తిరిగి చూడకుండా వెళ్లిపోయారని వారు ఫిర్యాదులో ఆవేదన వ్యక్తం చేశారు. బాబా ఫక్రుద్దీన్, మల్లి అనే వ్యక్తులు పొలాల వద్దకు వెళ్లేందుకు దారి లేకుండా మూసివేయడంతో 50 ఎకరాల పొలాలు బీళ్ళుగా మారడమే కాకుండా కుర్నూతల,రెడ్డివారి పల్లి, దేవలంపల్లి గ్రామాలకు చెందిన పలువురు పశువులు,మేకలు, గొర్రెలు మేపుకునే వారికి కూడా దారి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులో వివరించారు. జిల్లా ఉన్నతాధికారులు దారి సమస్యపై విచారించి పొలాల వద్దకు వెళ్లేందుకు దారి ఏర్పాటు చేసి గత 5 సంవత్సరాలుగా బీళ్ళుగా ఉన్న భూములను సాగులోకి వచ్చేలా చూడాలని కుర్నూతల గ్రామం సోమబట్లవారిపల్లె,అగ్రహారం లకు చెందిన రైతులు జిల్లా కలెక్టర్ కు అందజేసిన ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

# కొడుకు ఇల్లు కబ్జాచేసిన చిన్నాన్న

(మొదటి పేజీ తరువాయి) కొడుకుకు రెండు సెంట్ల స్థలానికి, అందులో కూలగొట్టిన ఇంటికి డబ్బులు చెల్లిస్తానని చెప్పాడు. పోలీసులు పంపించేశారు. మూడు రోజుల తర్వాత మాట తప్పి తన కొత్త ఇంటి నిర్మాణపనులు మొదలుపెట్టాడు. కోర్టులో "కేవియెట్" వేశానని, నువ్వు కోర్టు నుంచి స్టే తెచ్చుకుంటే పనులు ఆపేస్తానని చెబుతున్నాడు. అధికారులు కోర్టులో తేల్చుకోపోండి అంటున్నారు. ఆ యువకుడికి ఏం అర్థం కాలేదు. తన ఇల్లు కూల్చేసి స్థలం ఆక్రమించుకుని కొత్త ఇల్లు కట్టుకుంటూ ఉంటే కోర్టుకెళ్తేగానీ న్యాయం జరగదా అని ఆవేదన చెందుతున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి.


వేగంగా జరుగుతున్న ఇంటి పనులు

### తన ఆస్తి కూడా ఇస్తానన్నాడు

నాకు తండ్రి లేదూ, తల్లికి రెండు కళ్లూ కనిపించవు. ఈ పరిస్థితుల్లో మా చిన్నాయన తన ఆస్తి కూడా కొంత నాకు ఇస్తానని చెప్పేవాడు. కానీ ఎందుకో కొంతకాలంగా మారిపోయాడు. ఆయనకు ఒక్కటే కూతురు. మా ఇల్లు కొట్టేసి కొత్త ఇల్లు కట్టి కూతురికి ఇవ్వాలనే బుద్ధి ఆయనకు ఎలా పుట్టిందో అర్థం కావడం లేదు.

**బి శివ, బాధితుడు**

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** పెనగలూరు మండలం, నారాయణ నెల్లూరు గ్రామంలో నాగేళ్ల సుబ్బయ్య అనే వ్యక్తి తన అన్న నాగేళ్ల మల్లికార్జున కుటుంబానికి చెందిన భూమిని అన్యాయంగా కబ్జా చేసి ఇల్లు నిర్మిస్తున్న ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. నాలుగు సెంట్ల గ్రామ కంఠం భూమి ఇద్దరు అన్నదమ్ముల మధ్య సమానంగా పంచబడగా, అన్న మల్లికార్జున తన రెండు సెంట్లలో స్లాబ్ వరకు ఇంటి నిర్మాణం చేసి ఆపేశాడు. అయితే, తమ్ముడు సుబ్బయ్య, తన రెండు సెంట్లతో పాటు అన్న వాటాను కూడా కలిపి, మొత్తం నాలుగు సెంట్లలో ఇల్లు కట్టేందుకు అన్న ఇంటిని కూల్చేసి నిర్మాణం ప్రారంభించాడు. మల్లికార్జున కుటుంబం ఈ అన్యాయాన్ని ఎదుర్కోలేకపోతోంది. మల్లికార్జున మతిస్థిమితం లేక కొంతకాలం క్రితమే ఎటో వెళ్లిపోయాడు. ఆయన భార్య సుబ్బలక్షుమ్మ రెండు కళ్లూ కనిపించని స్థితిలో ఉన్నారు. వారి కుమారుడు శివ తీవ్ర మానసిక ఆందోళనలో ఉన్నాడు. సుబ్బయ్య కోర్టులో కేవియెట్ దాఖలు చేసి, స్టే ఆర్డర్ తెచ్చుకోమని సవాల్ చేస్తూ నిర్మాణం కొనసాగిస్తున్నాడు. ఈ పరిస్థితి చూస్తుంటే స్థానిక రెవెన్యూ, పోలీసు అధికారులు సుబ్బయ్యకు మద్దతుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. రైల్వేకోడూరు నియోజకవర్గంలో అధికారపార్టీ కీలక నాయకురాలు బాధితుడైన శివకు సపోర్ట్ చేయడంతో పైకి శివకు అనుకూలంగా ఉన్నట్లే మాట్లాడుతున్నారని, కానీ న్యాయం చేయడం లేదని గ్రామస్తులు అంటున్నారు. బాధితుని ఫిర్యాదు తీసుకుని ట్రెస్ పాస్ కేసు కట్టాల్సిన పోలీసులు పట్టించుకోకపోవడం, ఇరువర్గాలు ఘర్షణ పడే వాతావరణం ఉందని చెప్పి తహసీల్దారు ఆ స్థలాన్ని వివాదాస్పద స్థలంగా ప్రకటించే అవకాశం ఉన్నా ఆ దిశగా ఆలోచించకపోవడం ఈ ఆరోపణలకు బలం చేకూర్చుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో అధికారులో, నాయకులో తక్షణం జోక్యం చేసుకొని ఇంటి నిర్మాణాన్ని ఆపి, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## కోటి రూపాయల వ్యయం ఫలితం శూన్యం

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రభుత్వ ఆశయాలు ఆలోచనలో ఎంతో ఉన్నతంగా ఉన్నప్పటికీ ఆచరణలోకి వచ్చేటప్పటికి అవి సరైన విధంగా అమలు కాకపోవడంతో ప్రజలకు అందుబాటులోకి రాలేకపోతున్నాయి కోట్ల రూపాయల ఖర్చు చేసి ఎస్ డబ్ల్యు పి సి కేంద్రాలను నిర్మిస్తే చిట్వేలి మండలంలో అవి పూర్తిగా అందుబాటులోకి రాకపోవడంతో ప్రభుత్వ ఆశయము నీరుగారి పోతున్నది ప్రభుత్వం నుంచి నిధులు వస్తున్నాయో లేదో తెలియదు కానీ మండలంలో అధికారుల పనితీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి గ్రీన్ అంబాసిడర్స్ గా కొంతమంది నియమించుకుని తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా స్వీకరించి అవి చెత్త సేకరణ కేంద్రాల దగ్గరికి తీసుకువెళ్లి ఎరువుగా మార్చి తిరిగి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వాలు ఆలోచన ఎక్కడ లోపం ఉందో తెలియదు కానీ చిట్వేలి మండలంలో మాత్రం ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలు మందు బాబులకు నిలయంగా మారుతున్నాయి రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని 2047 సంవత్సరము నాటికి దేశంలోనే రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపాలన్నదే ఆలోచన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పం ఇప్పటికైనా జిల్లాస్థాయి ఉన్నత అధికారులు స్పందించి మండలంలో ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లయితే అటు ప్రభుత్వానికి మంచి పేరు రావడంతో పాటు రైతులకు ఉపయోగకారిగా ఉంటుందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు



సూర్య
www.suryaa.com
మంగళవారం
27 మే 2025



## వైసీపీ కుటుంబ సభ్యులకి నిస్సార్ అహమ్మద్ పరామర్శ

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** మదనపల్లె నియోజకవర్గం,నిమ్మనపల్లె మండలం,బోడుమల్లయ్యగారిపల్లికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తురకపల్లి ఖాసీం తండ్రి అబ్దుల్ రజాక్ మృతి చెందారు.అబ్దుల్ రజాక్ పార్థివదేహన్ని సందర్శించి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.నిస్సార్ అహమ్మద్ తోపాటు ఖాదర్ బాషా,మల్లికార్జున,రెడ్డి భాస్కర్,బాషా సాహెబ్,అబ్దుల్,యాసిన్,సాదిక్,నూర్ మహమ్మద్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.మదనపల్లె మున్సిపాలిటీ మోతీనగర్ కు చెందిన మహమ్మద్ ఆలి తండ్రి అబ్దుల్ జబ్బార్ అనారోగ్యంతో మృతి చెందారు.అబ్దుల్ జబ్బార్ పార్దివ దేహానికి నివాళి అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి దైర్యం చెప్పారు.నిస్సార్ అహమ్మద్ తోపాటు గుండ్లూరి రఫీ,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,ఇమ్రాన్,ఖాదిర్,షఫీ,సద్దాం, సాదిక్,యాసిన్, అబ్దుల్,జబివుల్లా ఖాజ్రీ హాజరయ్యారు.

## మహానాడు ను విజయవంతం చేయండి



**సంబేపల్లి, మేజర్ న్యూస్:** కడప పట్టణం చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం గ్రామం సమీపంలో నేటి నుండి మూడు రోజులపాటు జరిగే మహానాడు కార్యక్రమాన్ని టిడిపి కుటుంబ సభ్యులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని మాజీ జడ్పిటిసి మల్లు నరసారెడ్డి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా మే 27 28 29 తేదీలలో మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే 27 28 29 తేదీలలో జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామన్నారు. మునుపెన్నడూ లేని విధంగా చిరస్థాయిగా చరిత్రలో నిలిచిపోయేలా కడపలో జరిగే మహానాడు ను నిర్వహించేందుకు అందరం కృషి చేయాలన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ తనిఖీ చేసిన ఏడి గోవింద రెడ్డి

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలో పేరుకుపోయిన మొండి బకాయిల వసూళ్లపై సిబ్బంది దృష్టి సారించాలని విద్యుత్ శాఖ ఏడి గోవిందరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన తంబళ్లపల్లె విద్యుత్ సెక్షన్ ఆఫీస్ తో పాటు సబ్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు వర్షాకాలం విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. భారీ వర్షాలతో విద్యుత్ సమస్యలు ఏర్పడితే ఎప్పటికప్పుడు మరమ్మత్తులకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ ట్రిప్పింగ్ లేకుండా చూడాలని అదే విధంగా కేటగిరి 1 వినియోగ దారులకు అడిషనల్ లోడ్‌కు రూ.1250 చెల్లించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖ సిబ్బంది రైతులకు, వినియోగదారులకు అందుబాటులో ఉండి సహకరించాలని హెచ్చరించారు. ఆయన వెంట ఏఈ సురేంద్ర, సబ్ ఇంజనీర్ శేషుబాబు, లైన్ ఇన్స్పెక్టర్లు భాస్కర్, నాగరాజు, లైన్మెన్లు అప్పిరెడ్డి, శంకర, నాగేంద్ర, ఇంతియాజ్ సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులకు ఇచ్చిన హామీలు అమలు ఎప్పుడు

**-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య**



**కేవి పల్లి మేజర్ న్యూస్:** రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ ఎదుట రైతులు నిరసన చేపట్టారు ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈశ్వరయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ -ఖరీఫ్ సీజన్ లో పండించే పంటలకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, సూక్ష్మ పోషకాలు పచ్చిరొట్ట విత్తనాలు అందించాలని జూన్ మొదటి వారం నుండి ఖరీఫ్ ప్రారంభమవుతున్నది. జిల్లాలో ఇంతవరకు పంటల వారీగా ప్రణాళికలు, క్రెడిట్ ప్రణాళికలు, విత్తన ప్రణాళికలు ప్రకటించలేదు. సబ్సిడీ విత్తనాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. జిల్లాలో 90 శాతం కౌలురైతులే వ్యవసాయం చేస్తున్నారు. వీరికి ఇంతవరకు కౌలు గుర్తింపు కార్డులు జారీ చేయలేదు. గ్రామసభలు నిర్వహించలేదు. దీనివల్ల కౌలురైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అన్ని రకాల పంటల విత్తనాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. విత్తనాల ధరలు పెరగడంతో పాటు నాణ్యతలేని విత్తనాలను బయట మార్కెట్లో విచ్చలవిడిగా అమ్ముతున్నారు. చదువు లేని రైతాంగ అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని కల్తీ, నకిలీ విత్తనాలు రైతాంగానికి అంటగడుతున్నారు. దీనివల్ల రైతన్న తీవ్రంగా నష్టపోతున్నారు. గత సంవత్సరం ఇలాంటి ఘటనలు అనేకం జరిగాయి. నాణ్యతలేని విత్తనాలు అమ్ముతున్న షాపులలో ఇటీవల కాలంలో రాష్ట్రం లో ఎక్కడా కూడా తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఇంతవరకు అమలు చేయలేదు.ప్రస్తుత పరిస్థితులు రైతులు,కౌలురైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి ఇటువంటి చర్యలు చేపట్టలేదు తక్షణం రైతులకు పెట్టుబడి సాయం అంద విధంగా అన్ని రకాల పంటల విత్తనాలను 90 శాతం సబ్సిడీతో చిన్న,సన్న కారు మరియు కౌలురైతులకు అందించాలని కల్తీ, నాసిరకం విత్తనాలు నిరోధించడానికి వ్యవసాయ శాఖ తనిఖీ బృందాల ఏర్పాటు చేయాలి. అక్రమాలకు పాల్పడుతున్న విత్తన కంపెనీలను, డీలర్స్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి సిపిఐ జిల్లా కార్యదర్శి పి ఎల్ నరసింహ సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాళ్ళ శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏరియా అధ్యక్ష కార్యదర్శులు వడ్లమూరి హరినాథ్ నాయుడు బాలకృష్ణారెడ్డి రైతులు పాల్గొన్నారు

# నవోదయకు ఎంపికైన శ్రీ భువన విద్యాలయం విద్యార్థులు



**పీలేరు మేజర్ న్యూస్:** 2025-26 విద్యా సంవత్సరంలో జవహర్ నవోదయ విద్యాలయానికి పీలేరు శ్రీభువన విద్యాలయం విద్యార్థులు నలుగురు ఎంపికైనట్లు ఆ విద్యాసంస్థ కరస్పాం డెంట్ ఉమా రమాదేవి, ప్రిన్సిపాల్ గుణలక్ష్మి తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను జవహర్ నవోదయ 11వ తరగతిలో ప్రవేశానికి ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రవేశ పరీక్ష జరిగింది. ఆదివారం విడుదలైన నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లా%ఎబ% చెందిన 27 మంది విద్యార్థులు సీట్లు సాధించారు. వారిలో శ్రీభువన విద్యాలయం నుంచి వై. జగన్మోహన్ రెడ్డి, ఎస్. సుశాంత్, ఏ. ప్రశాంత్, ఏ. లోకేష్ 11వ తరగతి లో ప్రవేశానికి అర్హత సాధించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ విద్యాలయానికి చెందిన నలుగురు విద్యార్థులు 11వ తరగతిలో సీట్లు సాధించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని వారన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు బాగా చదివి పోటీ పరీక్షల్లో తమ సత్తా చాటుతూ సీట్లు సాధించాలని, తాము చదువుకునే విద్యా సంస్థతోపాటు గురువులకు, తల్లిదండ్రులకు కూడా మంచి పేరు, ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. విద్యార్థుల విజయానికి తోడ్పాటు అందించిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సీట్లు సాధించిన నలుగురు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భువన విద్యాలయం ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రాజకీయాలు ప్రొద్దు తిరుగుడు పువ్వులా, ఎలా తిరుతాయో వేచి చూడాల్సిందే ?



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** కేంద్ర రాష్ట్రాలలో రాజకీయాలు ప్రొద్దు తిరుగుడు పువ్వులా తిరుగుతూ ఉంటాయని చూసి ఉంటారు. ప్రతి దినం సూర్యుడు ఏ దిశలో ఉంటాడో ఆ దిశకు తిరిగి పొద్దుతిరుగుడు పువ్వులు ఉంటాయి. సూర్యకిరణాల కోసం ఎదురుచూస్తూ ఉన్నట్లు పువ్వులు కనిపిస్తూ, అలాగే ప్రతి దినం ఆదాయం ఎలా వస్తుందని నాయకులు ఎదురు చూస్తూ ఉంటారు. పొద్దుతిరుగుడు పువ్వులు కూడా సూర్యుని దిశతో పాటు తిరుగుతూ ఉంటాయని రాజకీయం అంటేనే సూర్యుడు రాజకీయ నాయకులు కేంద్ర రాష్ట్రాలలో జిల్లాలలో మండలాలలో గ్రామాలలో ప్రొద్దు తిరుగుడు పువ్వు మాదిరిగా సూర్యుడు ఎక్కడ తిరుగుతే ప్రొద్దు తిరుగుడు పువ్వులు అక్కడ తిరుగుతూ ఉంటాయి. ఎందుకంటే సూర్యకిరణాలు ప్రొద్దు తిరుగుడుకు పైన ఉంటాయి కాబట్టి సూర్యునికి ఆకర్షించే ప్రొద్దు తిరుగుడు పువ్వులు దాని లక్ష్యం. అదే మాదిరిగా రాజకీయం నాయకులు అధికారము ఎక్కడ ఉంటే అక్కడ టక్కన వాలుతారు. ఇది జగమెరిగిన సత్యం సమాజమా ఆలోచించు ఉదాహరణగా ప్రొద్దుతిరుగుడు పువ్వు గురించి రాజకీయ నాయకుల గురించి చెప్పాను, మూడు నెలలకు ఒకసారి ప్రొద్దు తిరుగుడు పువ్వుల పంట వేసి కోస్తాం. ఐదేళ్లకు ఒకసారి రాజకీయ పంట వేస్తాం. సమాజము లోని ప్రజలు మీరే గమనించాలి. ఎందుకంటే రాజకీయం అధికారం అనేది సమాజంలో వస్తూ ఉంటుంది, పోతూ ఉంటుంది. ప్రతి మనిషికి మతాలవారీగా వారికి సంబంధించిన దేవుడు ఉంటాడు ,కానీ మనిషి జీవితంలో జగమెరగని సత్యాలు తెలుసుకునేది ఇంకా ఎంతో చాలా ఉన్నది. సృష్టికర్త బ్రహ్మదేవుడు మనిషికి జీవితం అనేది నూరు ఏండ్లు రాస్తాడు కానీ మనము ఎన్ని ఏండ్లు బ్రతుకుతామన్న సంగతి మనకే తెలియదు, ఇప్పుడు ఉన్న టెక్నాలజీలో ఎంతవరకు జీవిస్తామో మనకే తెలియదు కానీ ఒకటి సత్యం బతికినంత కాలము. ఏదో ఒకటి సమాజానికి మేలు చేశామన్న తృప్తి మనలో ఉండాలి. ప్రతి ఒక మనిషి జీవితానికి అప్పుడే మన జన్మకు అర్థం పరమార్థం ఉంటుంది.

## మండల ఉపాధ్యక్ష పదవికి రాజీనామా



**సంబేపల్లి, మేజర్ న్యూస్:** సంబేపల్లి మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవికి గుట్టపల్లి ఎంపీటీసీ పొత్తూరి రవీందర్ నాయుడు సోమవారం రాజీనామా చేశారు. ఆయన గుట్టపల్లి ఎంపీటీసీగా ఎంపికై ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు చే మండల ఉపాధ్యక్షుడు గా ఎన్నుకున్నారు. ప్రస్తుతం వ్యక్తిగత కారణాలు రాజీనామా చేస్తూ రాజీనామా పత్రాన్ని ఎంపీడీవో రామచంద్రకు అందించారు. తన మండల ఉపాధ్యక్ష పదవి రాజీనామా పత్రాన్ని ఆమోదించాలని కోరినట్లు తెలిపారు. తాను మండల ఉపాధ్యక్ష పదవికి మాత్రమే రాజీనామా చేశానని గుట్టపల్లి ఎంపీటీసీగా కొనసాగుతానని తెలిపారు.

# ఒంటిమిట్ట కోదండరాముని దర్శించుకున్న మంత్రి అచ్చం నాయుడు



**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్టలో వెలసిన శ్రీ కోదండ రాము స్వామిని సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెం నాయుడు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా మంత్రిని స్వాగతించి,విశిష్ట పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా

## ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులు

ఆలయ విశిష్టతను మంత్రికి అర్చకులు వివరించారు.అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను, శేష వస్త్రాలను ఆయనకు అంద జేశారు.ఒంటిమిట్ట రామాలయం ఎంతో పవిత్రమైనది. రామనవమి బ్రహ్మోత్సవాలకు దేశం నలుమూలల నుంచి భక్తులు వస్తారనీ ఇలాంటి దివ్యక్షేత్రాన్ని సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నాను అని మంత్రి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ వెంకటరమణమ్మ, జాయింట్ డైరెక్టర్ డా. శారద, అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఉమా, డా. స్వాతి, ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు,దున్నూతల రఘురామ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, దిలీప్ కుమార్, పసుపులేటి వెంకటరమణ, సన్నీ,వినోద్‌రెడ్డి,నవీన్‌కుమార్,రోశయ్య, మల్లిఖార్జున లు పాల్గొన్నారు.





# మహానాడు భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి : దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు టిడిపి కార్యాలయంలో సోమవారం తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ కడపలో ప్రతిష్టాత్మకంగా మరియు అంగరంగ వైభవంగా 27,28, 29 తేదీలలో జరగబోతున్న మహానాడు భారీ బహిరంగ సభకు తంబళ్ల పల్లె నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కలిసికట్టుగా భారీ ప్రజా ఆదరణలతో సభకు హాజరు కావాలని నియోజకవర్గంలో నుండి జనసంద్రోహం కదిలి రావాలని నియోజకవర్గ మినీ మహానాడు విజయవంతం చేసినట్లుగా కడప మహానాడు కూడా టీడీపీ నాయకులు భారీ సంఖ్యలో విజయం వంతం చేయాలని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన పది నెలల కాలంలోనే అనేక అభివృద్ధి పనులు మరియు అనేక సంక్షేమాలు అమలు చేసిందని దానికి సహకరించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. మహానాడు సభకు ప్రయాణ సౌకర్యం మరియు పార్కింగ్ సౌకర్యం మరియు మంచినీటి శిబిరాలు మరియు భోజనశాలలు మొదలగు సౌకర్యాలను సమకూర్చబడ్డాయని తెలియజేశారు. కావున ప్రతి ఒక్క తెలుగుదేశం కుటుంబ సభ్యులు నాయకులు మరియు కార్యకర్తలు మహానాడు సభకు విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా సమావేశంలో తెలిపారు.ఈ సమావేశములో జోన్ వన్ కోఆర్డినేటర్ మహానాడు కార్యక్రమ నియోజకవర్గ అబ్జర్వర్ పెళ్ళకూరి శ్రీనివాసులు రెడ్డి, తంబళ్లపల్లె నియోజకవర్గం అబ్జర్వర్ గురువారెడ్డి, తంబళ్లపల్లె నియోజకవర్గం సమన్వయకర్త సిడి మల్లికార్జున నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ఎర్రగుడి సురేష్, మస్తాన్ రెడ్డి, శంకర్ రెడ్డి, కె వి రమణ,, రెడ్డెప్ప, రమణప్ప మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత చదువుతో పాటు క్రీడలలో రాణించాలి



**నందలూరు మేజర్ న్యూస్:** యువత చదువుతో పాటు క్రీడలు నందు రాణించాలని నందలూరు వాకర్స్ కమిటీ సభ్యులు అన్నారు. నందలూరులోని జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో గల క్రికెట్ సబ్ సెంటర్‌లోపాల్గొన్నపిల్లలనుఉద్దేశించి వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యను అభ్యసించడం తోనే విద్యార్థి భవిష్యత్తు పూర్తిగా పరిపక్వత చెందదని దానితోపాటు శారీరక వ్యాయామం అనేది తపని సరిగా ఉండాలి అని,ఈ వేసవి సెలవుల్లో విద్యార్థులు పలు రకాల క్రీడల్లో వారి నైపుణ్యాన్ని ప్రద ర్శించవలసిన అవసరం ఉంటుందని అన్నారు . మన మండలంలో ఏర్పాటు చేసిన క్రికెట్ సబ్ సెంటర్ విద్యార్థులకు మంచి క్రీడ నైపుణ్యం నేర్చుకునే అవకాశం కడప క్రికెట్ అసోసి యేషన్ వారు కల్పించడం మంచి పరిణామం దీనిని ప్రతి ఒక్క విద్యార్థి యువకులు వచ్చి తమ ప్రతిభను ఇక్కడ ఉన్న కోచ్ ద్వారా నేను కాస్త మెరుగు పరుచుకుని అవకాశం ఉందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వారు ఉన్నారు. క్రీడల్లో రాణించడం ద్వారా విద్యార్థులు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.

# యోగతో మానసిక ప్రశాంతత,సంపూర్ణ ఆరోగ్యం



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** నగర పంచాయతీ పట్టణ పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు సోమవారం యోగాంధ్ర నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బి.కొత్తకోట మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఎంఈఓలు, సచివాలయ సిబ్బంది ,ఏఎన్ఎమ్స్, అంగన్వాడి టీచర్స్,ఆశా వర్కర్స్,మండల సమైక్య ఏపీఎం,ఏపీఎం,సంఘమిత్రలు యోగ సానాలు వేశారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ ప్రజలు ప్రస్తుత బిజీ ప్రపంచంలో మానసిక ఒత్తిడి అధికమవుతున్నాయన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు యోగాను అలవాటు చేసుకోవాలన్నారు.ప్రపంచ దేశాలకు యోగాను పరిచయం చేసిన ఘనత భారతీయులదేనన్నారు.యోగ ప్రాముఖ్యతను గుర్తించి ఐక్యరాజ్యసమితి జూన్ 21ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పట్టణంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.



# ప్రతి ఒక్కరూ యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 21న నిర్వహించే కార్యక్రమంలో విశాఖపట్నంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నిర్వహించడం జరుగుతోంద న్నారు. ఈయోగాంధ్రకార్యక్రమంలోప్రతిఒక్కరూభాగస్వా మ్యం కావాలని,యోగాంధ్రరిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో సోమవారం నాడు గాలివీడు వాస్తవ్యులు సూర్య, ప్రసన్న దంపతుల కుమార్తె హితిక్ష పుట్టిన రోజు సందర్భంగా సూర్య,ప్రసన్న ల ఆర్థిక సహాయముతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు రోగులకు పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేయడం జరిగిందని అధ్యక్షులు లయన్ పీ.శివారెడ్డి తెలిపారు. అనంతరం దాతలు సూర్య,ప్రసన్న దంపతులు మాట్లాడుతూ ఈరోజు మా కుమార్తె హితిక్ష పుట్టిన రోజు సందర్భముగా మా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈరోజు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు,బ్రెడ్‌లు పంపిణీ చేయడం జరిగిందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవ కార్యక్రమాలు చేయడానికి మా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎంటి కోఆర్డినేటర్ లయన్ పి.ఎస్.హరి నాథ్ రెడ్డి,జోన్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్, కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహమ్మద్, డా.భాస్కర్ రెడ్డి,గురు శంకర్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు



# మార్కెట్ యార్డ్‌లో మామిడి రైతులు వ్యాపారస్తుల నిరసన



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** మామిడికాయలకు గిట్టుబాటు ధర కల్పించాలని మామిడికాయల మార్కెట్ యార్డులో మామిడిరైతులు మామిడికాయల వ్యాపారులు సమీక్ష సమావేశం నిర్వహించారు అనంతరం నిరసన వ్యక్తం చేశారు . సోమవారం సాయంత్రం రైల్వే కోడూరు మండలం మైసూర్ వారి పల్లె సమీపంలో ఉన్న మామిడికాయల మార్కెట్ యార్డులో మామిడి రైతులు వ్యాపారస్తులు నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రైవేట్ మామిడికాయలమార్కెట్ యాడ్ యూనియన్ ప్రెసిడెంట్‌తిమ్మిశెట్టి సుబ్రహ్మణ్యం అలియాస్ కోడిమని మాట్లాడుతూ జ్యూస్ ఫ్యాక్టరీ వ్యాపారస్తులుఫ్యాక్టరీయాజమాన్యం. సిండికేట్ ఏర్పడి రైతులకు ఇటు వ్యాపారస్తులకు ధరలు లేకుండా చేసి అన్యాయం చేస్తున్నారని ఆయన ఆరోపిం చారు మామిడికాయలు కోత తరువాత ధర తగ్గించడం సకాలంలో మామిడికాయలను తీసుకుపోకపోవడం జరుగుతుందన్నారు. రాజకీయ నాయకులు ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణమే సమస్య పరిష్కరించాలని ఈ కార్యక్రమంలో మామిడికాయల వ్యాపారస్తులు దాసరి వీరేంద్ర, షేక్‌మున్వర్‌భాష, చెవిరెడ్డి నర్సారెడ్డి, బలరామయ్య, జయరామరాజు, శ్రీరామ్, గణేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు భారీ జనసమీకరణ : మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ ఇం చార్జ్ దాసరపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు తంబళ్లపల్లె మండలం నుండి మహానాడు కు భారీ జన సమీకరణ కు నాయకులు కార్యకర్తలు సహకరించాలని మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం మండలంలోని నాయకులు, కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ ఈనెల 27, 28, 29 తేదీలలో కడప లో జరిగే మహానాడుకు మండలంలోని 21 పంచాయతీల నుండి తెలుగుదేశం కుటుంబ సభ్యులు, ఎన్టీఆర్, బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు, మహిళలు తరలి రావడానికి సహకరించాలన్నారు. మహానాడుకు ఏర్పాటుచేసిన వాహనాలలో తెలుగుదేశం కుటుంబ సభ్యులు క్రమశిక్షణతో వ్యవహరించాలన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రామ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు సహకరించాలన్నారు. ఆయన వెంట మహిళా నాయకురాలు సిద్ధమ్మ, మాజీ జెడ్పిటిసి రామచంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు, నాయకులు పాల్గొన్నారు.

# మదనపల్లెకి విచ్చేసిన శ్రీకాకుళం తెలుగు తమ్ముళ్లు

– ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** 2023 నవంబర్ పుంగనూరు నియోజకవర్గంలో శ్రీకాకుళం నుండి కుప్పం వరకు సైకిల్ యాత్ర ద్వారా అప్పటి ప్రతిపక్ష నాయకుడు ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ శ్రీకాకుళం నుండి కుప్పం వరకు సైకిల్ యాత్ర ద్వారా వస్తున్న శ్రీకాకుళంకు చెందిన ఆరు మంది తెలుగుదేశం కార్యకర్తలు నిద్రబంగి రామకృష్ణారెడ్డి,ఆదినారాయణ,బోయి పెంటాయరెడ్డి,చిల్లరామ సూరి రెడ్డి,సరగడ రమేష్, నీలావు సుందర్ రావులు టీ తాగేందుకు సుగాలిమిట్ట ప్రాంతంలో విశ్రాంతి తీసుకుంటున్న వారిపై వైసిపి నాయకుడు అసభ్య పదజాలతో దూషిస్తూ, తెలుగుదేశం పార్టీని, అధినాయ కుల్ని తీవ్రంగా దుర్భాషలాడి అవమా నింపపడిన శ్రీకా కుళం వాసులు కడపలో జరుగుతున్న మహానాడు వేడుకలకు సైకిల్ యాత్ర ద్వారా అవమానింప పడ్డ ప్రాంతంలో పర్యటిస్తూ మదనపల్లి మీదుగా కడపకు వెళుతున్న నేపథ్యంలో విషయం తెలుసుకున్న మదన పల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా సైకిల్ యాత్ర మీద వెళ్తున్న ఆరుగురిని తమ ఇంటి వద్ద శాలువలతో ఘనంగా సత్కరిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గత వైసీపీ ప్రభుత్వంలో వైసిపి గుండాలుదౌర్జన్యంగా తెలుగుదేశం కార్యకర్తల ను అడ్డగించి అవమానం చేయడం బాధాకరమని,వారు మళ్లీ గౌరవప్రదంగా శ్రీకాకుళం నుండి కడప వరకు సైకిల్ యాత్ర ద్వారా రావడం సంతోష దాయక మన్నారు.తెలుగుదేశం పార్టీ శ్రేణులు మహానాడు కార్యక్రమానికి హాజరవుతున్న శ్రీకాకుళం వాసులకు దారి పొడవున ఘనస్వాగతం పలికి సత్కరించాలని పిలుపునిచ్చారు.శ్రీకాకుళం వాసులు నిద్ర బంగి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సైకిల్ యాత్ర ద్వారా వెళుతున్న విషయం తెలుసుకున్న మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా తమకు ఘనస్వాగతం పలికి శాలువతో సత్కరించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జెవిరమణ,నాగూర్‌వలి(షోఆప్ శీనా) మల్లికార్జునాయుడు,మేస్త్రిమల్లి,బెల్లె రెడ్డిప్రసాద్, బాలుస్వామి,కొత్తవారిపల్లిసహదేవ, సురేందర్‌రెడ్డి,పనికర్‌రెడ్డి,జెసిబివేణు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసిలపై దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలి

– బిసి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బోడెం రాజశేఖర్ యాదవ్ డిమాండ్ – బిసి రిజర్వేషన్ల పితామహుడు బిందేశ్వర్ పాఠక్ విగ్రహం ఏర్పాటు చేయాలి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** బిసి వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని,మదనపల్లె నియోజకవర్గంలో పేదలైన బిసిల కోసం ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని బిసి హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బోడెం రాజశేఖర్ యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో బిసి అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బిసిల సమస్యల పరిష్కారం కోసం నిరసన తెలిపి కలెక్టరుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోడెం రాజశేఖర్ యాదవ్ మాట్లాడుతూ బడుగు,బలహీన వర్గాలు,పేదల సమస్యల పరిష్కారానికి బిసి హక్కుల పోరాట సమితి ఎల్లప్పుడూ ముందుంటుందని ప్రకటించారు.బిసి రిజర్వేషన్ల పితామహుడు బిందేశ్వర్ పాఠక్ విగ్రహం అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటిలో ఏర్పాటు చేయాలని అందుకోసం స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టరును కోరడం జరిగిందన్నారు.అంతే కాకుండా బిసిల కోసం రాయచోటిలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని,నిరుపేద బిసిల కోసం మదనపల్లె నియోజకవర్గంలో ప్రత్యేక కాలనీ నిర్మించాలని వినతిపత్రంలో కోరడం జరిగిందని పేర్కొన్నారు.బడుగు,బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే అంబేద్కర్ రాజ్యాధికారం రావాలన్నారు.బలహీనవర్గాలకి రాజ్యాధికారం వస్తే తప్ప సమస్యలు పరిష్కరం కావన్నారు.కూటమి ప్రభుత్వం బిసి హక్కులు నేరవేరుస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. రాజ్యాధికారం సాధించే దిశగా బిసి హక్కుల పోరాట సమితి పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిసి హక్కుల పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం పుష్కరాల్లో 12 రోజులు పాటు ఉచిత అన్నప్రసాద వితరణ

– శ్రీ వెంకటేశ్వర నిత్య అన్నదాన ట్రస్ట్ ద్వారకా తిరుమల చైర్మన్ నారాయణ మూర్తి – పాల్గొన్న ధనలక్ష్మి,డాక్టర్ ఎన్.మునిగోపాలకృష్ణ దంపతులు





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** శ్రీ వెంకటేశ్వర నిత్య అన్నదాన ట్రస్ట్ ద్వారకా తిరుమల చైర్మన్,ఏపీ సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ నారాయణ మూర్తి ఆధ్వర్యంలో దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలను పురస్కరించుకొని మే 15 నుండి 26వ తేది వరకు దేశ విదేశాల నుండి వచ్చిన భక్తులకు ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమం దిగ్విజయంగా భక్తిశ్రద్ధల నడుమ కొనసాగించారు.ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా మదనపల్లి నుండి సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్ ముని గోపాల కృష్ణ,ఎపి స్టేట్ ప్రివిలేజ్ లైఫ్ మెంబర్ ధనలక్ష్మిలు పుణ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.స్టేట్ వైస్ చైర్మన్ పురుషోత్తం, కోశాధికారి లక్ష్మీనారాయణ శాస్త్రి,ట్రస్ట్ బోర్డు మెంబర్స్ రమేష్,సూర్య బాబు,లలిత కార్తీక్ లు ఈ కార్యక్రమం జయప్రదం చేయడం కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణ మాట్లాడుతూ కాళేశ్వరాన్ని దక్షిణ కాశీగా అంటారని గుర్తుచేశారు. పుష్కరం అంటే 12 సంవత్సరాలకు ఒకసారి వస్తుందని, సరస్వతి పుష్కరాలు ముఖ్యంగా త్రివేణి సంగమం అనగా గోదావరి, ప్రాణహిత,సర్వస్వతి నదులు మూడు కలిసే త్రివేణి సంగమం పుణ్య స్థలంలో స్నానమాచరించి, కాళేశ్వరం లోని ముక్తేశ్వర స్వామిని దర్శించి,యమకోణం దర్శించడం తోపాటుపరిసరప్రాంతాల్లోగల పుణ్యక్షేత్రాలు, గూడెం గట్టు, ఉదయపురి, కొండగట్ట, వేముల వాడ పుణ్యక్షేత్రాల ను దర్శించుకున్నామని పేర్కొన్నారు.త్రివేణి సంగమంలో బోట్ రైడింగ్,హెలికాప్టర్ రైడ్లను ఆస్వాదించడం జరిగిందన్నారు.నారాయ మూర్తి స్వయంగా భక్తులందరికి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారని తెలిపారు.ప్రతిరోజు వేలాదిమంది భక్తులు అన్నదాన కార్యక్రమానికి హాజరై చక్కటి రుచికరమైన భోజనాలు చేశారని వివరించారు.చక్కటి వసతుల మధ్య వాసవి ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రానికి అనూహ్య స్పందన



**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరులోని స్త్రీ శక్తి కార్యాలయంలో ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రానికి అనూహ్య స్పందన వచ్చిందని ఎంపీడీవో శివశంకర్ రెడ్డి సోమవారం తెలిపారు. రాష్ట్రంలో ఎవరు ఊహించనిరీతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నూతన పథకాన్ని ప్రారంభించి మహిళలకు స్వయం ఉపాధి నిమిత్తం లక్ష కుట్టు మిషన్లను బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచితంగా ఇస్తామని ప్రకటించారు. ఇందులో భాగంగా పీలేరులో శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు ప్రస్తుతం శిక్షణ శిబిరంలో 130 మంది మహిళలు తమ పేర్లను నమోదు చేసుకొని శిక్షణ పొందుతున్నారు. వీరికి ప్రతి దినం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మధ్యాహ్నం నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఉచిత శిక్షణ వరకు ఇస్తున్నాము అని 90 రోజులు ఈ శిక్షణ ఉంటుందని 75 శాతం హాజరై శిక్షణ తీసుకున్న వారికి ప్రాధాన్య తీస్తున్నామని ఇందులో వితంతువులకు ఒంటరిమహిళలకు, ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని శిక్షణ పూర్తి అయిన తర్వాత సర్టిఫికెట్లతోపాటు ఉచితంగా కుట్టు మిషన్లు అందిస్తామని వీరందరికీ నాగరాణి అనే మహిళ శిక్షణ ఇస్తున్నదన శివ శంకర్ రెడ్డి తెలిపారు.

## యువత అసాంఘిక కార్యక్రమాలు దూరంగా ఉండాలి

ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి



**నందలూరు మేజర్‌న్యూస్:**
యువత అసాంఘిక కార్యక్రమాలు దూరంగా ఉండాలి అని నందలూరు మండల ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి అన్నారు. ప్రస్తుతం యువత బెట్టింగ్ , చెడు వ్యసనాలకు బానిసలై తమ భవిష్యత్తు ప్రకడోవ పట్టి అగమ్యంగా మారి పోతుందని అన్నారు. యువత తమకంటూ ఒక టార్గెట్ పెట్టుకొని దానిని సాధించుకునే దిశగా ముందుకు పోవాలని ఆయన తెలియజేశారు. యువత చదువులో మంచిగా రాణించడం ద్వారా మంచి పేరు వస్తుంది అని అన్నారు. మీరు చేసే పనుల మీదము భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది అని అన్నారు. చెడు వ్యసనాలకు బానిస అయిన వారు తమ జీవితం అగమ్య గోచారం మారుతుందని వారు సమాజంలో గౌరవం లేని వ్యక్తులుగా తయారు ఆవుతారని, కనుక యువత తమ భవిష్యత్తు తమ చేతుల్లోనే ఉందని, కనుక యువత తమ ఆలోచన శైలిని మార్చుకొని మంచి వ్యక్తులుగా సంఘం లో ముందుకు పోవాలని ఎస్ ఐ. మల్లికార్జున రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ చెంచయ్య, కానిస్టేబుల్ దిలీప్ పాల్గొన్నారు.

## యోగా క్లాసులు ట్రైనింగ్ ఇస్తున్న మాస్టర్ ట్రైనర్స్

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :**
ఒంటిమిట్ట మండల పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్ నందు సోమవారం జూన్ 21 యోగ దేని పురస్కరించుకొని గ్రామ సచివాలయ సిబ్బందికి మాస్టర్ ట్రైనర్ ద్వారా శిక్షణ కార్యక్రమం గ్రామ పంచాయతీలో ప్రజలందరికీ యోగా క్లాసులు నేర్పించుట ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసి ఉన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా పంచాయతీ కార్యదర్శి సుధాకర్ , నాగ సుబ్బారెడ్డి, మల్లికార్జున, జీవన్ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## వైసీపీ బలోపేతానికి హర్షవర్ధన్ రెడ్డి సేవలు అమోఘం

– నిస్సార్ అహ్మద్,వి.మనూజా రెడ్డిలు కితాబు – ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్డు పంపిణీ





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడంలో హర్షవర్ధన్ రెడ్డి లాంటి నాయకులే పట్టుకొమ్మలని మదనపల్లె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ కొనియాడారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు,మదనపల్లె నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కన్వీనర్ హర్షవర్ధన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు.నియోజ కవర్గ యువజన విభాగం కన్వీనర్ హర్షవర్ధన్ రెడ్డి అభిమానులు, యువ నాయకుల ఆహ్వానం మేరకు నిస్సార్ అహమ్మద్ మదనపల్లె జిల్లా హాస్పిటల్లోనిర్వహించినరక్తదానం,రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ పాల్గొన్నారు. ఈసందర్భంగా నిస్సార్ అహమ్మద్ సమక్షంలో హర్షవర్ధన్ రెడ్డి అభిమా నులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రక్తదానం చేసి రోగులకు పాలు,పండ్లు పంచి పెట్టారు.పుట్టినరోజు సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి తిరుమల శ్రీవారి దర్శనం కోసం వెళ్లగా నిస్సార్ అహమ్మద్ సమక్షంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభి మానులు, శ్రేయోభిలాషులుకేక్‌కట్‌చేసియువనాయకునికి శుభాకాంక్షలు తెలియ జేశారు.నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు ఎప్పుడూ పిలిచిన పలుకుతా నని,హర్షవర్ధన్ ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నోజరుపుకోవాలని, ఎళ్లవేళలా భగవం తుని ఆశీస్సులు వుండాలని, భవిష్యత్తులోఉన్నత శిఖరాలుఅధిరోహి ంచి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. హర్షవర్ధన్ రెడ్డి పుట్టిన రోజు కోసం మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వ యకర్త నిస్సార్ అహమ్మద్ రావడం తమకుఎంతోసంతోషంగా ఉందనిఅభిమానులుహర్షం వ్యక్తం చేశారు. నర్రిబాబాయ్ఆధ్వర్యంలోజరిగినకార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా రెడ్డి,కౌన్సిలర్లు రజని,ఈశ్వర్ నాయక్, శారదరెడ్డి, అనంత మునిశేఖర్, నరసింహులు, నాగమణి,యూనస్,సాదిక్,శ్యామల, అబ్దుల్,యాసిన్,ఆశోక్‌రెడ్డి,మహేష్,కోనేటిదివాకర్,వైకాపా విద్యార్థి విభాగంనాయకుడుఅశోక్‌రాయల్,రాజు,కౌసిక్,వరుణ్,రమణ,శివ కుమార్,ఫణి,సంతోష్, గిరిలోకేష్ రాయల్,సునీల్, ప్రశాంత్ పాల్గొన్నారు.

## యోగా శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీడీఓ సుధాకర రెడ్డి



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం కోసం యోగంధ్ర ను సిద్ధం చేయడం కోసం కల్పిస్తున్న యోగా శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలనీ ఎంపీడీఓ సుధాకర రెడ్డి సూచించారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో మండల పరిధిలోని అంగన్ వాడి కార్యకర్తలు,వైద్య సిబ్బందికియోగామాస్టర్‌ట్రైనర్‌రాధారాణిచే యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుధాకర రెడ్డి మాట్లాడుతూ యోగా మాస్టర్ ట్రైనర్ రాధారాణి యోగాలో కల్పించే మెలుకువలునేర్చుకునిజూన్21వతేది నిర్వహించే అంతర్జాతీయ దినోత్సవంలో పాల్గొనియోగంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఇందులోభాగంగా మాస్టర్ ట్రైనర్ రాధారాణి యోగాలో మెలుకువలు, ఆసనాలపైఅవగాహనకల్పించారు.కార్యక్రమంలోమండల విద్యాశాఖాధికారి రవీంద్ర నాయక్అం,గన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## జగన్ ప్రోత్సాహమే లక్ష్యంగా హత్యా రాజకీయాలు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** ఆంధ్ర రాష్ట్రంలో తెలుగు దేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను జీర్ణించుకోలేకనే మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు. సోమవారం ఉదయం రైల్వే కోడూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మలిశెట్టి మురళీధర్ గౌడ్ నివాసంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన సందర్భంగా ఎంపి అప్పలనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు రూపకర్తగా ప్రస్తుత ముఖ్య మంత్రి స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాత నారా చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారని దేశ రాజకీయాలలో చక్రం తిప్పుతూ అటు ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి విధేయుడిగా నమ్మినబట్టుగా రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు పోటీపడి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన అన్నారు. కడపలో జరగతున్న మహానాడు కార్యక్రమం కుల మతాలకు పార్టీలకు అతీతంగా చేపడుతున్నారని, ముఖ్యంగా మొట్టమొదటిసారిగా ఉమ్మడి కడప జిల్లాలో చేపట్టిన మహానాడు కార్యక్రమం విజయవంతంగా జరుగుతుందని మొట్టమొదటిసారిగా కడప జిల్లాలో మహానాడు కార్యక్రమం ఒక పండుగ వాతావరణంలో జరుగుతున్నదని దీనిని జీర్ణించుకోలేక వైసీపీ నాయకులు అంతర్



మథనంలో పడిపోయారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజలు మాజీ ముఖ్యమంత్రిజగన్మోహన్‌రెడ్డినిప్రతిపక్షంగాకూడాప్రజలు ఎన్నుకోలేదని జగన్మోహన్ రెడ్డికి ఇప్పటికైనా తెలివిగా తెలుసుకోవాలని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్ర ప్రదేశ్‌కు అన్ని విధాల సహకరిస్తున్నారు. దేశంలోఆంధ్రప్రదేశ్అగ్రగామిగానిలుస్తుందని ఎంపి కలిశెట్టి అప్పలనాయుడుఅన్నారు. అనంతరంరైల్వే కోడూరు టిడిపి నాయకులు కృష్ణంరాజు సిహెచ్ హరి,సూరపు సుబ్బరాజు, నవీన్ హేమరాజులు ఎంపీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అండమాన్ నికోబార్ ఇంచార్జీ మాణిక్యాలరావు ఉపాధ్యక్షులు మాధవ నాయుడు తోపాటు రైల్వే కోడూరు చెందిన ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి కాబోయే ముఖ్య మంత్రి నారా లోకేష్ : మేడ విజయ శేఖర్ రెడ్డి



**రాజంపేట మేజర్ న్యూస్:**
రాజంపేట టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి కాబోయే ముఖ్య మంత్రి నారా లోకేష్ఆధ్వర్యంలో దేశ చరిత్రలో నిలిచి పోయేలా జరిగే మహానాడు ను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలి అని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలుగు దేశం పార్టీ కి 30 యేండ్ల పాటు దిశా,దశ నిర్దేశించే నాయకుడు నారా లోకేష్ అని అన్నారు.యువతకు ప్రాధాన్యత నిస్తూ రాయలసీమకు తలమానికంగా మహానాడు నిలవబోతోంది. అలాగేరాజంపేట నియోజక వర్గంలోని నాయకులంతా ఒక్కటే,ఎవరికి ఎటువంటి విబేధాలు లేవు,అంతా పార్టీ ఆదేశాల మేరకు పనిచేసే వారమే.ఇది ప్రతి సారిమనకువచ్చే అవకాశం కాదు, జీవితంలో ఒక్కసారి వచ్చే అవకాశం. అందువలనరేపు ఎల్లుండి మహానాడులో ఇచ్చే తీర్మానాలు రాయల సీమకు వరం కాబోతున్నాయి. సీమలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల మీద చర్చ జరగాలి అని అన్నారు.అదే విధంగా అన్నమయ్యడ్యాం,మునిసిపాలిటీ,జిల్లా కేంద్రం, మెడికల్ కాలేజి సమస్యలను చర్చి ంచే విధంగా,ప్రతి ఒక్క నాయకుడు 10 వేల మందిని తీసుకు రావాలని లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**ఓబులవారిపల్లె మేజర్న్యూస్ :**
రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబుల వారిపల్లి మండలం చిన్నంపల్లి కి చెందిన గణేష్ (16) కడప చెన్నై జాతీయ రహదారి లో రాజంపేట మన్నూరు బైపాస్ రోడ్డు నందు ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు బైక్ లు ఎదురెదురుగా రెండు ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.మృతుడి మృత దేహం నుజ్జు నుజ్జై అవ్వడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ద్విచక్ర వాహనాలు కూడా ధ్వంసం అయినట్లు వారు తెలిపారు.హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 28న నిర్వహించే మెగా యోగ కార్యక్రమానికి పటిష్ట ఏర్పాట్లు చేయండి

– అధికారులకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశం

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :**
ఈనెల 28న నిర్వహించే మెగా యోగ కార్యక్రమానికి అన్ని శాఖలు సమన్వయంతో పటిష్టంగా ఏర్పాట్లు పూర్తి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. ఆదివారం మదనపల్లె పట్టణం బెంగళూరు రోడ్డులోని బీటీ కళాశాల మైదానాన్ని అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈనెల 28న అక్కడ నిర్వహించనున్న మెగా యోగ కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై అధికారు లతో వివిధ అంశాలలో చర్చించారు. మైదానంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. యోగా చేయడానికి అణువుగా మైదానంలో మ్యాట్ ఏర్పాటు చేయాలని, వచ్చిన వారందరికీ త్రాగునీటి ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలన్నారు. శిక్షకులు చెప్పే యోగ ఆసనం అందరికీ వినపడేలా మైక్ ఏర్పాటు చేయాల న్నారు. ఇందులో పాల్గొనే అంగన్వాడి టీచర్లు,వర్కర్లు, హెల్పర్లు ,ఏఎన్ఎంలు, మెడికల్ అధికా రులు,ఆశాలు క్రమశిక్షణతో సంఘటితంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా అధికా రులు అవగాహన కల్పించాలన్నారు.ముఖ్యంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, చేపట్టాల్సిన చర్యలపై పోలీసు అధికారులతో చర్చించారు.

# ఏపీ మెగా డిఎస్సీ
# సబ్జెక్టు రివిజన్ మొదలు పెడదామా..?

**పోటీపరీక్షలకి సంవత్సరాలపాటు విపరీతంగా చదవటమే కాదు ఎగ్జాం జరగబోయే చివరి రోజుల్లో రివిజన్ కూడా చాలా అవసరం. ఈ రివిజన్ ఎగ్జామ్ తేదీకి ఓ 20 రోజుల ముందు నుండి చేయడం ప్రారంభించాలి.**

నెల లేదా రెండు నెలల నుండి అంటే అది రివిజన్ అవ్వదు. రెండవసారి చదవటం అవుతుంది. ఉదాహరణకి వచ్చే నెల అంటే జూన్ 6వ తేదీ నుండి డిఎస్సీ పరీక్షలు ప్రారంభమవు తాయి. ఈ రోజు బుధవారం. ఇరవైవ తేదీ, ఇంకా ఖచ్చితంగా పరీక్షలు 15 రోజులకి ప్రారంభమవుతాయి. ఇప్పుడు ఎవరైనా రివిజన్‌లోనే ఉండాలి. కొత్తగా చదవకూడదు. చదివినా ఎక్కదు. ఇప్పుడు రివిజన్‌లో ఉన్నవారే జాబ్ కొడతారు. ఇది కాదనలేని సత్యం.

**రివిజన్ ఎలా చేయాలి ...**

మళ్ళీ ఇక్కడ ఇంకో చిక్కు ఉంది. రివిజన్ అంటే పర్టిక్యులర్‌గా డిఎస్సీ లాంటి పరీక్షలకి వచ్చినప్పుడు చాలా సిలబస్ ఉంటుంది. కనుక కోర్ ఏరియాలే రివిజన్ చేయాలి. ఉదాహరణకు ఎక్కువ మార్కుల సాధనకు కారణమయిన కంటెంట్‌ని బాగా చూసుకోవాలి. ఇదే డిఎస్సీ పరీక్షల్లో కోర్ ఏరియా ఒక్కోసారి రివిజన్ చేస్తునప్పుడు మళ్ళీ సబ్జెక్ట్ కొత్తగా అనిపిస్తుంది. గుర్తులేనట్టు కూడా అనిపిస్తుంది. కానీ కంగారు పడవద్దు. ఇంతకు ముందు మీరు చదివింది మీ మెదడులో భద్రంగానే ఉంది. అవసరం అయినపుడు అది ఎగ్జాం సెంటర్‌లో గుర్తుకు వస్తుంది. కనుక ఒకసారి అలా అలా చూసుకోండి. దీనినే మనం అసంకల్పిత చర్య అనవచ్చునేమో.

రివిజన్ దశలో మీరు మానశికంగా కీలకంగా ఉండాలి. దేన్నీ మైండ్‌కి తగిలించుకోవద్దు. ఉన్నవి కొద్ది రోజులే. కనక కాస్త ఓపిక పట్టండి.

**సొంత నోట్సు ప్రయోజనకరం -**

చాలామంది ఉద్యోగ విజేతలు కీలక పాయింట్లను షార్ట్‌కట్‌లో నోట్సులో రాసుకుంటారు. ఇలా రాసుకుంటే కనక ఇది మంచి పని. మీరు ఏవైతే కీలకం అనుకుని రాసుకుంటారో అవే పరీక్షలో ఎక్కువగా తగిలే అవకాశాలుంటాయి. రివిజన్ చేసేటప్పుడు ప్రతి సబ్జెక్టుకు సంబంధించి ఇలాంటి షార్ట్ నోట్సుల వల్ల బహుళ ప్రయోజనాలుంటాయి. మీరు చదివిన అనంతమైన హద్దులు లేని పాఠాలకి చెందిన సారమే ఈ షార్టు నోట్సులు. వీటిని చివరి పదిహేను లేదా ఇరవై రోజులకి రివిజన్ చేసుకోవాలి.

**కంటెంట్‌లో ఎక్కువగా ప్రత్యక్ష ప్రశ్నలు ....**

డిఎస్సీ సబ్జక్టుల కంటెంట్‌లో అడిగే ప్రశ్నలు చాలా వరకు ప్రత్యక్ష ప్రశ్నలే ఉంటున్నాయి. ఉదాహరణకు స్కూలు అసిస్టెంట్ సోషల్‌లో భూగోళశాస్త్రం, చరిత్ర, పాలిటిక్స్, ఎకనామిక్స్‌లలో అడిగేవన్నీ డైరెక్ట్ ప్రశ్నలే ఉంటున్నాయి. కనుక మీరు గతంలో వీటి కంటెంట్ చదివి ఉన్నారు. కనుక ఇక రివిజన్‌లో మల్టిబుల్ ప్రశ్నలకి లేదా వన్‌వోర్డ్ ప్రశ్నల ప్రిపరేషన్‌కి వెళ్ళిపోవచ్చు. అంటే నేను అంటాను, ఆబ్జెక్టివ్ చదవవచ్చు. మీరు ఇంతకు ముందు కాన్సెప్ట్ కంటెంట్ చదివి ఉన్నారు. కనుక దాని బేస్‌పై ఆబ్జెక్టివ్ ప్రశ్నలు - జవాబులు చదవవచ్చును. మనసు పెట్టి చదువుతూ పోతే మీకే తెలుస్తుంది. ఏ ప్రశ్న రావచ్చు, ఏది రాదు అనేది. మాగ్జిమమ్ మీ సిక్త్‌సెన్స్ చెప్పేస్తుంది. కనక రివిజన్‌లో ఇంకో పద్ధతి ఆబ్జెక్టివ్ బిట్లను చదివేయడం ప్రయోజనం కాగలదు.

**రివిజన్‌లో భయాందోళనలు వద్దు -**

ఇంతకు ముందే మీకు నేను చెప్పినట్లు రివిజన్‌లో కొత్త టాపిక్‌లను తీసుకొని చింతించవద్దు. భయాందోళనకు లోనుకావద్దు. మీరు జాబ్‌ని సాధించగలిగిన బలమైన టాపిక్‌లనే రివిజన్ లిస్టులో చేర్చుకోండి. ఓవర్ థింకింగ్ మిమ్మలను ముంచేస్తుంది. మీ ప్రయత్నం మీరు చేశారు. లోపం లేకుండా మీ ప్రిపరేషన్ జరిగింది. కనక మీకు నేటితో ఇప్పుడు పదిహేను రోజులున్నాయి. కనక వీటిని విజయవంతంగా వినియోగించండి.

సమతుల ఆహారం తినండి. సరైన నిద్రపోండి. ఈ పదిహేను రోజులు నోరుకట్టు కోవాలి. ఏదిపడితే అది తినవద్దు. ఎక్కడికి పడితే అక్కడికి వెళ్ళవద్దు. ఎందుకంటే మీకు సమయం లేదు. మీ స్నేహితులతో ముఖ్యంగా బంధువులతో చాలాచాలా తక్కువ మాట్లాడండి. నోటిదాకా వచ్చిన మాటలను కూడా మింగేయండి. మన పరిస్థితి బాగోలేదు. మనకి జాబ్ రావాలి.

**మిమ్ములను మీరు నమ్ముకోవాలి ....**

బిలీవింగ్ ఇన్ యువర్‌సెల్ఫ్. చివరి రివిజన్ పీరియడ్‌లో మీరు నమ్మేది మిమ్మల్నే. ఎవరో వచ్చి ఏదో చేయరు. మీ శక్తి సామర్థ్యాలమీద నమ్మకం ఉంచండి. మీరు చదివిన సబ్జెక్టుపై నమ్మకం ఉంచండి. సిస్టంపై నమ్మకం ఉంచండి, నాకు జాబ్ రావాలి అనే ఆలోచన బ్యాక్‌డ్రాప్‌లో ఎల్లవేళలా ఉంచుకోవాలి. ఊహించుకోవాలి. దానికి తగ్గట్టుగా కార్యాచరణను రూపొందించుకోవాలి. రివిజనే కదా అని ఎక్కడపడితే అక్కడ కూర్చొని చదవద్దండి. మంచాలపై పడుకొని కొందరు చదువుతుంటారు. అది కరెక్ట్ కాదు. ఒక కుర్చీలో సౌకర్యంగా కూర్చొని, ఎదురుగా టేబిల్‌ని పెట్టుకొని చదవండి. చదివే భంగిమ కూడా పోటీ పరీక్షల్లో అవసరం.

**రేపటి రివిజన్‌ని ఈరోజే ప్లాన్ చేసుకోవాలి...**

రివిజన్‌పై మీరు గొప్పగా దృష్టి పెట్టాలంటే రేపు రివిజన్ చేయవలసిన టాపిక్‌లను రాత్రి డిసైడ్ చేసుకొని పడుకోవాలి. పొద్దున్నే కన్‌ఫ్యూజన్ లేకుండా, టైమ్ వేస్టు కాకుండా, డైరెక్టుగా సబ్జక్టుకి దిగిపోవచ్చు. ప్లాన్ ఉండాలండి. రివిజన్ చేసేటప్పుడు మధ్య మధ్యలో క్రమం తప్పకుండా బ్రేక్ ఇవ్వండి. మంచినీళ్ళు ఎక్కువగా తాగండి. స్మార్ట్‌ఫోన్‌లు, లాప్‌టాప్‌లు పక్కన పడేయండి. వినడానికి కేటాయించే సమయం తప్ప, కొద్దిపాటి విరామం తప్ప, మిగతా సమయం అంతా మీరు ఈ పదిహేను రోజులు రివిజన్‌కే కేటాయించాలి. ఎందుకంటే మీకు ఉద్యోగం అంటే ఇష్టం కాబట్టి. దీనిపైన ఆధారపడే పెళ్ళి, జీవితం ఉంటాయి కాబట్టి. కనక ఈపదిహేను రోజులు నిజాయితీగా కష్టపడండి. జాగ్రత్తగా రివిజన్ చేయండి. మళ్ళీ చెప్తున్నా, మీ ప్రయత్నం మీరు చేయండి మరియు మీరు చేసే ప్రయత్నాన్ని ప్రకృతి గమనిస్తుంది. అది మీకు సహకరిస్తుంది.

మిమ్ములను ఉద్యోగ సింహాసనంపై కూర్చో పెడుతుంది.

**బెస్ట్ఆఫ్‌లక్**

**పోటీ పరీక్షలకి సంవత్సరాల పాటు కష్టపడి చదవటమే కాదు, ఎగ్జాం జరగబోయే చివరి రోజుల్లో రివిజన్ కూడా చాలా ముఖ్యం. రివిజన్‌లో కోర్ ఏరియాలపై దృష్టి సారించాలి. రివిజన్‌లో కొత్త టాపిక్‌లను చదవకూడదు. ఎక్కువ మార్కుల సాధనకు కారణమయిన కంటెంట్‌ని బాగా చూసుకోవాలి. కీలక పాయింట్లను షార్ట్‌కట్‌లో నోట్సులో రాసుకోవాలి. ప్రశ్నల సరళిననుసరించి ప్రిపేరవ్వాలి. నమూనా ప్రశ్నాపత్రాలు సాధన చేయాలి. ఈ పదిహేను రోజులు నిజాయితీగా కష్టపడండి... విజయం సాధించండి....**





హిస్టరీ రఫీసార్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

# సల్లంగా చూడమ్మ..శ్రీ సత్యమ్మ తల్లి

– పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



**వాల్మీకిపురం మేజర్ న్యూస్ :** మండలంలోని గండబోయనపల్లిలో స్వయంభుగా వెలసిన శ్రీ సత్యమ్మతల్లి గంగ జాతర ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ పులి సత్యనారాయణ రెడ్డి పిలుపుమేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సోమవారం గండబోయినపల్లికి చేరుకోవడంతో ఆలయ కమిటీ సభ్యులు అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయాన్ని సందర్శించిన అనంతరం ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ శ్రీ సత్యమ్మ తల్లిని దర్శించుకుని గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడు కనివిని ఎరుగని రీతిలో పులి సత్యనారాయణ రెడ్డి ఆలయ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇప్పటివరకు అమ్మవారి ఆలయాన్ని భక్తుల మనోభావాలకు తగ్గట్లు తీర్చిదిద్దడం చాలా సంతోషకరం అన్నారు. అమ్మవారి గంగ జాతరకు చుట్టుపక్కల గ్రామస్తుల సమన్వయంతో జాతరను మరింత ముందుకు తీసుకెళ్లి ఆలయ ప్రతిష్టను నలుదిశలా చాటి చెప్పడం పట్ల పులి సత్యనారాయణ రెడ్డి కృషి అమోఘం అని అన్నారు. ఇదేవిధంగా ఆలయ కమిటీ సభ్యులు చుట్టుపక్కల గ్రామస్తులు అందరూ కలిసి ఆధ్యాత్మిక చింతనతో భక్తిశ్రద్ధలతో అమ్మవారి దీవెనలు పొందాలని కోరారు.



# యోగా నేర్చుకో ఆయుష్షు పెంచుకో

– జిల్లా ప్రజలకు కలెక్టర్ శ్రీధర్ చామకూరి పిలుపు – 28న మదనపల్లిలో 5 వేల మందితో యోగా కార్యక్రమం

– జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు జిల్లా నుంచి 10 లక్షల మంది పాల్గొనేలా కృషి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** దైనందిన జీవితంలో యోగాను భాగస్వామ్యం చేసుకోవడం వల్ల శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతతతో పాటు మనిషి ఆయుషు కూడా పెరిగేందుకు దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ యోగా సాధన చేయడం వల్ల ప్రతి ఒక్కరూ మానసికంగా, శారీరకంగా దృఢమై ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. యోగా వల్ల ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ ఏర్పడుతుంది. జూన్ 21న విశాఖపట్నంలో నిర్వహించే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో దేశ ప్రధానమంత్రి పాల్గొంటారు. దీనికి రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది హాజరయ్యేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందులో భాగంగా మన జిల్లా నుంచి ఆరోజు పది లక్షల మంది యోగా కార్యక్రమంలోపాల్గొనేలా కృషి చేస్తున్నామన్నారు. ఇందుకు ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 28న జిల్లా ఇన్చార్జి మంత్రి, జిల్లా మంత్రి ఆధ్వర్యంలో, ప్రజా ప్రతినిధులు, అంగన్వాడీ హెల్పర్లు, టీచర్లు, ఆశా, హెల్త్ వర్కర్లు, జిల్లా అధికారులు తదితరులు 5వేల మందితో మదనపల్లి బీటీ కాలేజీ గ్రౌండ్లో ఉదయం 6 గంటల నుంచి8గంటలవరకుఒకే చోట యోగ నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరు సమన్వయంగా కృషి చేయాలన్నారు. ఇప్పటికే ప్రతి మండలంలో మాస్టర్ శిక్షకుల ద్వారా యోగ పై అభ్యాసనం చేయించడం జరుగుతోందని, మీరు ఒక్కొక్కరు 150 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన యోగా ఆంధ్రా లింక్ మరియు క్యూఆర్ కోడ్ ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 4232 ట్రైనర్లు, అలాగే 72,691 మంది ప్రజలు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, విస్తృత అవగాహన కల్పించడం ద్వారా ఎక్కువ సంఖ్యలో జిల్లా నుంచి రిజిస్టర్ చేసుకునేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. 28న నిర్వహించే మెగా యోగ కార్యక్రమంలో మీడియా వారికి కూడా ప్రత్యేకంగా గ్యాలరీఏర్పాటు చేస్తామని, వారు కూడా యోగాలో పాల్గొని ఆసనాలు వేయడంతో పాటు కార్యక్రమాన్ని విస్తృతంగా కవరేజ్ చేయాలని కలెక్టర్కోరారు.ఈ సమావేశంలో జేసి ఆదర్శ్ రాజేంద్రన్ పాల్గొన్నారు.

# రేపటినుండి మాతమ్మ తల్లి జాతర ఉత్సవాలు

**సుండుపల్లె మేజర్న్యూస్ :** సుండుపల్లె ఈనెల 28వ తేదీ అనగా రేపటి నుండి పెద్ద మాదిగ పల్లెలో వెలసి ఉన్న మాతమ్మతల్లిజాతరఉత్సవాలుజరుగుతాయని గ్రామస్తులు తెలిపారు. బుధవారం ఉదయం అభిషేకములు మరియు ప్రత్యేక పూజలు నిర్వహించి రాత్రికి అమ్మవారి ఉత్సవ విగ్రహంతోమేళతాళాలు బాణా సంచా కాలుస్తూ గ్రామంలో గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారని 29వ తేదీ ఉదయం గావు పట్టుట, పుట్ట బంగారు తెచ్చి పూజించడంతోపాటు పొంగు పాలు తెచ్చి పొంగపెట్టడం, ఒక్కపొద్దు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని మొక్కుబడుల్లో భాగంగారాత్రికిడప్పువాయిద్యాలతోకోలాటాలతో బాణసంచా కాలుస్తూ రంగురంగుల విద్యుత్ అలంకరణ చేచాందిని బండ్లు ఏర్పాటుచేసి ఆలయం చుట్టూ ప్రదక్షిణలో నిర్వహిస్తారని అనంతరం ఉదయం బోనాల కార్యక్రమం ఉంటుందని కావున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని గ్రామస్తులు కోరారు.



# రైల్వే కోడూరు నూతన ఎస్సై గా ప్రసాద్ రెడ్డి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నూతన ఎస్సైగా ప్రసాద్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.గత ఎస్సైగా పనిచేసిన నవీన్ బాబు చిట్వేల్ కు బదిలీ కావడంతో కోడూరు ఎస్సైగా ప్రసాద్ రెడ్డి నియమితులయ్యారు.ఈసందర్భంగానూతనంగా బాధ్యతలుస్వీకరించిన ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకుఅందరూసహకరించాలని, అలాగే అ సాంఘిక కార్యక్రమాలకుఎవరైనాపాల్పడితే కఠినంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐప్రసాద్రెడ్డితీవ్రంగా హెచ్చరించారు.

# మడితాట అమ్మలకు పూజలు బోనాలు



**సుండుపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మడితాడు పంచాయితీ జీకే రాచపల్లి నడిమి తురకపల్లి దక్షిణ బాగాన వెలసి ఉన్న మడి తా ట మ్మ( చిన్నక్కమ్మ పెద్దక్కమ్మ ) జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించి బోనాలు చేపట్టారు సోమవారం ఉదయం అమ్మవారికి సాంప్రదాయ బద్ధంగా పూజలు అభిషేకములు నిర్వహించారు ఆలయ పూజారులు ఆలయం సమీపంలో పొంగుబాలు పొంగపెట్టి అమ్మవారికి పూజలు చేసి నైవేద్యం సమర్పించారు అనంతరం నాయినివారిపల్లె గ్రామస్తులు అమ్మవారికి తొలి బాణం సాంప్రదాయబద్ధంగా మేళ తాళాలు డప్పు వాయిద్యాల మధ్య తొలి బాణాన్ని తీసుకొచ్చి అమ్మవారికి సమర్పించారు అనంతరం భక్తులు తమ మొక్కుబడులో భాగంగా బోనాల కార్యక్రమం చేపట్టారు దీంతో చుట్టుపక్కల నుండి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు

# ఉపాధ్యాయులు,ఆశ కార్యకర్తలకు,యోగ శిక్షణ



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారయంత్రాంగంసహకారంతో విజయవంతంచేయడానికికృషి చేస్తామని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో తొలి విడతగా యోగ పై ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులకుయోగశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మండలంలోని అధికారులకు శిక్షణా అనంతరం సచివాలయ స్థాయిలో యోగా శిక్షణ కార్యక్రమాలుజరుగుతాయని అనంతరం మండలస్థాయిలోజరిగే యోగా శిక్షణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. యోగ కార్యక్రమం పై ఆన్లైన్ అప్లోడ్చేసుకోవడానికి అధికారులు, మహిళా సంఘాలు సహకరించాలనిసూచించారు. కార్యక్రమంలోఏఓథామస్రాజా, ఎంఈఓ లుత్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, ఏపీఎం గంగాధర్, ఏపీవో అంజనప్ప అధికారులు పాల్గొన్నారు.


## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664